Title Ref. No. 1368574

NARAYANA SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 09 / సంచిక : 08 / మార్చి - 2022 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

## నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో కావలి డా॥ ప్రభాకర్ నాయుడు IMA హాలు నందు ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం





## ఈ సత్కారం.. మా భాధ్యతను మరింత పెంచింది

**డా॥ Sr. జేమ్స్, St.Ann's Hospital – డా॥ టి. నాగమణి, శ్రీహర్ష హాస్పిటల్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కావలి IMA హాల్‌లో నారాయణ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సీనియర్ వైద్య నిపుణులు డా॥ Sr. జేమ్స్, (St.Ann's Hospital) మరియు డా॥ టి. నాగమణి, (శ్రీహర్ష హాస్పిటల్) కావలి గార్లను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య నిపుణులు వైద్య వృత్తిలో వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీతలు డా॥ జేమ్స్ గారు, డా॥ టి. నాగమణి మాట్లాడుతూ మా సేవలను గుర్తించి, మహిళా దినోత్సవం రోజున సన్మానించడం చాలా సంతోషంగా ఉందని, ఇది మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. అలాగే నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి మరియు సిబ్బందికి, కావలి IMA సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ నుంచి 25 మంది సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డిగారు, కావలి IMA ప్రెసిడెంట్ డా॥ ఎ. నళిని పద్మ గారు, కావలి IMA సెక్రెటరీ డా॥ పి. శ్రీధర్ గారు, సీనియర్ వైద్యులు డా॥ ప్రభాకర్ నాయుడు గారు, డా॥ రవి, డా॥ సుబ్బారావు గార్లతోపాటు దాదాపు 75–80 మంది వైద్య నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.

ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా కావలి IMA లో నిర్వహించినందుకు నారాయణ హాస్పిటల్ ఏజీఎం భాస్కర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు.

## అనుభవజ్ఞులు... అంకితభావం గల మా వైద్య నిపుణులు



నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్య నిపుణులను సత్కరించడం మరచిపోలేని అనుభూతి అని నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి అన్నారు. అలాగే హాస్పిటల్ నుండి సదస్సుకు హాజరైన పలువురు సూపర్ స్పెషాలిటీ విభాగ వైద్యనిపుణులను సభాముఖంగా పరిచయం చేశారు.

### హాజరైన నారాయణ వైద్యనిపుణులు

**Cardiology**
Dr. K. Vikas
Dr. K. Tilak Kumar Reddy

**CTVS**
Dr. Kodandapani Ramanuja Dasudu
Dr. N. Ashok

**Neurology**
Dr. N.S Sampath Kumar

**Neuro Surgery**
Dr. N.A Sai Kiran

**Nephrology**
Dr. K. Praveen Kumar
Dr. S. Raghavendra

**Urology**
Dr. Vedamurthy Reddy
Dr. D. Sridhar

**Medical Gastro**
Dr. K. Sridhar Reddy

**Surgical Gastro**
Dr. Dwarakanath Reddy

**Endocrinology**
Dr. T. Sunanda

**Neonatology**
Dr. Gokul Krishnan

**Orthopaedics**
Dr. Biju Raveendran

**General Surgery**
Dr. V Mahidhar Reddy

**Emergency & Critical Care**
Dr. K. Raghu
Dr. Chaitanya



కావలి IMA అధ్యక్షులు సీనియర్ వైద్యనిపుణులు అయిన డా॥ నళిని పద్మ గారిని సన్మానిస్తున్న కావలి సీనియర్ మహిళా వైద్యులు.

## మూర్ఛవ్యాధి నివారణకు ఆధునిక పద్ధతులు

**డా॥ ఎన్.ఎస్ సంపత్ కుమార్**

### కావలి IMA సభ్యులకు నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన మెడికల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్



మూర్ఛవ్యాధిని గుర్తించడం, మూర్ఛవ్యాధికి ఆధునిక వైద్య చికిత్సా పద్ధతులు తదితర అంశాల పై నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డా॥ ఎన్.ఎస్ సంపత్ కుమార్ గారు అవగాహన కల్పించారు. మూర్ఛవ్యాధి ఎన్ని రకాలుగా వస్తుంది, దానిని ఎలా గుర్తించాలి, అందుకు అవలంభిస్తున్న ఆధునిక చికిత్సా పద్ధతులు గురించి వివరించిన విధానం ఆసక్తిగా కొనసాగింది. వైద్య పరిజ్ఞానం పెంచుకునే విధంగా కొనసాగిన ఈ కార్యక్రమం పట్ల వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే తరచూ ఇలాంటి కార్యక్రమాలు జరిగితే ఆధునిక వైద్యం పై డాక్టర్లకు మరింత అవగాహన పెరుగుతుందని, తద్వారా రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కాబట్టి తరచూ ఇలాంటి కార్యక్రమాలు కావలి IMA లో నిర్వహించాలని నారాయణ హాస్పిటల్ ఏజీఎం భాస్కర్‌రెడ్డి గారికి వారు విజ్ఞప్తి చేశారు.

కావలి IMA ప్రెసిడెంట్ డా॥ ఎ. నళిని పద్మ గారు, కావలి IMA సెక్రెటరీ డా॥ పి. శ్రీధర్ గారు, సీనియర్ వైద్యులు డా॥ ప్రభాకర్ నాయుడు గారు, డా॥ రవి, డా॥ సుబ్బారావు, కందుకూరి హాస్పిటల్స్ డా॥ రామస్వామి గార్లతోపాటు, ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులందరూ భారీగా హాజరు కావడం కావలి చరిత్రలోనే మొదటిసారి.

### ఆకాశంలో సగం, అవకాశంలో సగం అనే స్థాయి నుండి

## "ఆమె"లేనిదే శూన్యం అనే స్థాయికి మనం చేరాలి

**- శ్రీమతి పి. వెంకటరత్నం, జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (అడ్మినిస్ట్రేషన్)**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారాయణ హాస్పిటల్ నందు జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీమతి పి. వెంకటరత్నం గారు ముఖ్య అతిధిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం నర్సింగ్ విద్యార్థినుల ప్రార్థన గీతం మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైంది. అనంతరం జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీమతి పి. వెంకటరత్నం గారు మాట్లాడుతూ "ఆకాశంలో సగం, అవకాశంలో సగం అనే స్థాయిని దాటి ఆమె

మిగతా... 2 పేజీలో

2వ పేజీలో... అందరికీ ఆపరేషన్ అవసరం లేకపోవచ్చు
3వ పేజీలో... ప్రపంచ గ్లకోమా డే కిడ్నీ భద్రం
4వ పేజీలో... నారాయణ డాక్టర్ల విజయం ఉచిత వైద్య శిబిరం
5వ పేజీలో... ప్రశ్నా - సమాధానం మెడనొప్పి నివారణ
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

## భారతీయ మహిళలకు ప్రపంచంలోనే ప్రముఖ స్థానం ఉంది
# సంస్కృతి, సాంప్రదాయాలను మరువద్దు
### నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు నగరంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ గైనకాలజిస్ట్ డా॥ ఆండాళ్, డా॥ ఎస్. లావణ్య గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డా॥ ఆండాళ్ గారు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. ప్రపంచ దేశాలలో మన దేశంలోని స్త్రీలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. విద్యార్థులతో కలసి పలు విషయాలు పంచుకోవడం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. అలాగే నారాయణ హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్ట్ డా॥ ఎస్. లావణ్య గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రావడం, ఇక్కడి విద్యార్థులతో కలసి మహిళా దినోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఈ దేశంలో మహిళ గా పుట్టినందుకు చాలా గర్వపడాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ మన దేశ సాంప్రదాయాలను, సంస్కృతిని కూడా మరచిపోకూడదని తెలిపారు.


జ్యోతి ప్రజ్వలన మరియు సాంస్కృతిక కార్యక్రమాలు

అనంతరం విద్యార్థుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డా॥ సునీత, హెచ్‌వోడిలు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## గర్భిణులకు మానసిక ప్రశాంతత ముఖ్యం
### నారాయణ గ్రామీణ వైద్యశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా, తోటపల్లి గూడూరు గ్రామంలోని నారాయణ గ్రామీణ వైద్యశాల నందు గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులు, పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం నారాయణ హాస్పిటల్ అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ సుప్రజ గారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, అపోహల గురించి వివరించారు, నారాయణ హాస్పిటల్ అన్ని వేళల్లో అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.



నారాయణ హాస్పిటల్ మానసిక వైద్య నిపుణులు డా॥ ఆనంద్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళలు నూతనంగా గర్భం దాల్చిన వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు వేళకు తినడం, మానసికంగా ప్రశాంతంగా ఉండడం, శరీరానికి కావలసిన విశ్రాంతి తీసుకోవడం చేస్తుండాలన్నారు. కాన్పులు హాస్పిటల్ లోనే చేయించుకుని సురక్షితంగా బిడ్డకు జన్మనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ ఎస్.ఎన్ రాజు, పీఆర్వో శ్రీనివాస్, ఏఎన్ఎంలు, సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

## ముక్కుదూలం వంకరైనా...
# అందరికీ ఆపరేషన్ అవసరం లేకపోవచ్చు.



డా॥ జి. రమేష్‌బాబు
అసోసియేట్ ప్రొఫెసర్
చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

సహజంగా ఈ సమస్య ముక్కులోని కండరం పెరుగుదల లేదా వక్రంగా ఉండడం వలన కలిగే ఇబ్బంది, ఇలా అయ్యేందుకు కారణాలు దెబ్బతగలడం, ముక్కులో వచ్చే గడ్డలు, పెదవి చీలిక (Cleft Lip), అంగిలి చీలిక (Cleft Palate) అలాగే ఎముక బెండు కావడం, కార్టిలేజ్ బెండు కావడం వలన సమస్య ఉత్పన్నం అవుతుంది.

**వ్యాధి లక్షణాలు :** ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వలన నోటితో శ్వాస తీసుకోవలసి రావడం, ముక్కు నుంచి రక్తం కారడం, తలనొప్పి, వాసన చూడటంలో ఇబ్బంది.

**నిర్ధారణ పరీక్షలు :** DNE (Diagnostic Nasal Endosocpy), CT-PNS (CT Scan), Rhinomanometry

ముక్కు దూలం బెండు అనేది ఎక్కువ శాతం మందికి ఉంటుంది. ఎండోస్కోపిక్, సెప్టోప్లాస్టీ శస్త్రచికిత్స అనంతరం అడ్డంకులు తొలగి, ముక్కు నుండి సులభంగా గాలి పీల్చుకోవచ్చు. ఎటువంటి కుట్టు/కోత లేకుండా శస్త్రచికిత్స పూర్తి చేస్తారు. అలాగే ముక్కు సంబంధిత సమస్యలు (ముక్కు దూలం వంకర, సైనసైటిస్) ఉన్నా ఆపరేషన్ జరుగు సమయంలోనే వీటిని తొలగించవచ్చు. వ్యాధి నిర్ధారణకు అవసరమైన పరీక్షలు, శస్త్రచికిత్సలందించేందుకు కావలసిన ఆధునిక పరికరాలు, నిపుణులైన వైద్య బృందం నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నారు. పై సమస్యలతో బాధపడేవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.




1వ పేజీ తరువాయి



### ఆకాశంలో సగం, అవకాశంలో సగం అనే స్థాయి నుండి
# “ఆమె”లేనిదే శూన్యం
# అనే స్థాయికి మనం చేరాలి

**- శ్రీమతి పి. వెంకటరత్నం,** జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (అడ్మినిస్ట్రేషన్)

లేనిదే శూన్యం అనే స్థాయికి మహిళలు చేరాలని ఆకాంక్షించారు. 30 సం॥లకు ముందు మహిళలు గృహిణులు గానే తమ కర్తవ్యాన్ని నిర్వర్తించేవారు, ఈ రోజు అన్ని రంగాలలోనూ విద్య, వ్యాపారం, రాజకీయం, క్రీడలు, సేవలు ఇలా అన్ని రంగాలలో ప్రవేశించి తమ ఉనికిని చాటుకుంటున్నారు. మరీ ప్రత్యేకంగా ఉద్యోగ రంగంలో గణనీయమైన స్థాయికి మహిళలు చేరుకోవడం సంతోషదాయకం, ఈ రోజు వైద్య రంగంలో దాదాపు 60 శాతం నుంచి 70 శాతం మంది వైద్య విద్యను అభ్యసించేది మహిళలే కావడం శుభసూచికం, గతంలో వైద్య రంగంలో ఒక్క గైనకాలజి విభాగంలో మాత్రమే స్త్రీలు రాణించేవారు, కానీ నేడు ఆ పరిస్థితి లేదు. ఆర్థోపెడిక్స్ విభాగంతో సహా అన్ని విభాగాలలో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అయినా ఇప్పటి వరకూ మనం సాధించింది కొంతే అయినా సాధించాల్సింది ఎంతో ఉందని, మహిళా ప్రగతికి, సాధికారతకు ప్రభుత్వం చేస్తున్న కృషిని మనం ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కానీ మనం ఎంత ఎదిగినా ఇంకా కొందరు స్త్రీలు ఆకృత్యాలకు, అరాచకాలకు, గృహహింసలకు బలవుతున్నారు. అలాంటివి జరగకుండా మనోధైర్యంతో ఎదిగి, శక్తిస్వరూపిణిగా పోరాడి జయించాల్సిన అవసరం ఉందన్నారు.

మహిళల సమస్యల పై ఏ సమయంలో అయినా తాను స్పందించి, సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఇంత పెద్ద ఎత్తున మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించిన నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి నారాయణ వైద్య మరియు విద్యాసంస్థలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులందరికీ ఒక ప్రత్యేక హెల్త్ చెకప్‌ను ఉచితంగా నిర్వహించడం జరిగిందని, సుమారుగా 500 కు పైగా ఉద్యోగినులు ఈ హెల్త్ చెకప్‌ను ఉపయోగించుకున్నారని తెలిపారు.

అనంతరం స్త్రీలలో వచ్చే వ్యాధులపై నారాయణ హాస్పిటల్ గైనకాలజి విభాగాధిపతి డా॥ వి. సీతాలక్ష్మీ గారు, ఎండోక్రైనాలజిస్ట్ డా॥ టి. సునంద గారు, మానసిక వ్యాధుల విభాగాధిపతి డా॥ వి.వి శేషమ్మ గార్లు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల డీన్ ఎస్.పి రావ్ గారు, వైస్ ప్రిన్సిపాల్ డా॥ జ్యోతి గారు, నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ పి. ప్రతిమ గారు, నర్సింగ్ కళాశాలల డీన్ డా॥ ఎస్. ఇందిర గారు, డా॥ రమామణి గారు, డా॥ మల్లి దొరసానమ్మ గారు తదితరులు పాల్గొన్నారు.




ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా శ్రీమతి మాధురి గారు వ్యవహరించారు. నారాయణ వైద్య విద్యాసంస్థల ఏజిఎం భాస్కర్‌రెడ్డి గారు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థినులు, సిబ్బంది తదితరులు హాజరైనారు.

**పాఠకులకు...**
**వైద్యనిపుణులకు విజ్ఞప్తి...!**

నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రచురింపబడుచున్న వైద్య నారాయణం ఆరోగ్య సమాచార స్రవంతి మాసపత్రికను ఆదరిస్తున్న పాఠక మహాశయులకు ధన్యవాదములు
మా... మీ సమాచార స్రవంతి వృద్ధికి మీరందించే / తెలియజేసే సూచనలను సవినయంగా స్వీకరిస్తామని తెలుపుతూ...
మీ సూచనలు సంక్షిప్తంగా దిగువ తెలిపిన ఫోన్ నెంబర్లకు స్వయంగా

- ఫోన్
- మెసేజ్
- వాట్సయాప్
- ఈ-మెయిల్ ల

ద్వారా తెలియజేయగలరు

**సి.హెచ్. భాస్కర్ రెడ్డి**
అసోసియేట్ ఎడిటర్,
**వైద్యనారాయణం**
9490166200
cbhaskarreddy@narayanamedicalcollege.com

ప్రపంచ గ్లకోమా 'డే' ప్రత్యేకం

# వ్యాధిని అలసత్వం చేస్తే.. శాశ్వత అంధత్వం తప్పదు



- ఈ వ్యాధికి ముందస్తు లక్షణాలు గమనించలేము.
- శస్త్రచికిత్సతో మరింత దృష్టిలోపం లేకుండా చూడవచ్చు.
- కంటి వైద్యుని పర్యవేక్షణ అవసరం.

**గ్లకోమా వ్యాధిని నీటికాసుల వ్యాధి, నల్ల ముత్యం అని సాధారణ పరిభాషలో వ్యవహరిస్తుంటారు. కంటిపాప వద్ద స్రావాల ప్రసరణలో అడ్డంకులు ఏర్పడి కంటి నరం వద్ద ఒత్తిడి అధికమై అది బలహీనపడుతుంది. ఫలితంగా దృష్టిక్షేత్రం తగ్గడం ఆరంభమై నెమ్మదిగా సంపూర్ణ అంధత్వం ఏర్పడుతుంది.**



**డా॥ కుమార్ అమృత్**
అసోసియేట్ ప్రొఫెసర్
కంటి వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్


గ్లకోమా లో రెండు ప్రధాన రకాలున్నాయి అవి 1. ఓపెన్ యాంగిల్ గ్లకోమా, 2. ఎక్యూట్ యాంగిల్ క్లోజ్డ్ గ్లకోమా

గ్లకోమా గురించి నాలుగు ప్రధానాంశాలు

## అంధత్వానికి ముఖ్య కారణం

అంధత్వం కలగడానికి కారణమయ్యే అంశాల్లో గ్లకోమా ముఖ్యమైనది. గ్లకోమాకు చికిత్స చేయకుండా వదిలేస్తే సంపూర్ణ అంధత్వం ఏర్పడుతుంది. గ్లకోమాతో బాధపడుతూ, చికిత్స తీసుకున్నప్పటికీ సుమారు 10 శాతం మంది దృష్టి కోల్పోవడం జరుగుతుంటుంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లకోమాను అంధత్వం కలగడానికి రెండవ అతి పెద్ద కారణంగా పేర్కొంది.



## గ్లకోమా పలు రకాల చికిత్సలు

దీనిని పూర్తిగా నయం చేయడం గానీ, కోల్పోయిన దృష్టి మళ్లీ వచ్చేలా చేయడం గానీ సాధ్యం కాదు. అయితే మందులతో గానీ, శస్త్రచికిత్సతో గానీ, లేదా రెండింటి అనుసంధానంతో గానీ ఈ వ్యాధి కారణంగా దృష్టి మరింత కోల్పోకుండా చేయవచ్చు. గ్లకోమా దీర్ఘకాలిక వ్యాధి కనుక జీవితాంతం దీనిని పరీక్షించుకుంటూ ఉండాలి. దృష్టి కోల్పోకుండా కాపాడుకోవడానికి వ్యాధి నిర్ధారణే తొలిమెట్టు.

## ప్రతి ఒక్కరికీ గ్లకోమా రావచ్చు

వయస్సుతో సంబంధం లేకుండా అతి చిన్న ప్రాయంలోని పిల్లల నుంచి వృద్ధుల వరకూ ఎవరైనా ఈ వ్యాధికి గురయ్యే అవకాశం ఉంది. కాగా, వృద్ధులలో ఈ వ్యాధి సోకే అవకాశాలు అధికంగా ఉంటాయి. పిల్లల్లో ఈ వ్యాధి పుట్టుకతోనే ఉంటుంది. మధ్య వయస్కుల్లో కూడా ఈ వ్యాధి కనిపించే అవకాశాలు ఎక్కువ.

## ముందస్తు లక్షణాలేమీ కనిపించకపోవచ్చు

గ్లకోమాకు గురవుతున్నారని ముందుగా హెచ్చరించడానికి అవసరమైన వ్యాధి లక్షణాలేమీ దీనిలో కనిపించవు. అత్యంత సాధారణంగా కనిపించే ఓపెన్ యాంగిల్ గ్లకోమా అనే రకంలో ఎలాంటి వ్యాధి లక్షణాలూ కనిపించవు. కంటిలో ఒత్తిడి పెరిగినప్పటికీ నొప్పి ఉండకపోవచ్చు.

కంటి చివరి భాగం నుంచి గానీ, ఇరుప్రక్కల గానీ వస్తువులు/దృశ్యాలు కనిపించకపోవచ్చు. అయితే ఇటువంటి పరిస్థితిని బాధితులు తమ తలను పక్కకు తిప్పి చూడటం ద్వారా సరిచేసుకుంటూ ఉంటారు తప్ప తమ దృష్టి క్షేత్రానికి ఏదో సమస్య ఉత్పన్నమవుతున్నదని గ్రహించలేరు. ప్రత్యేకించి దృష్టిలోపం ఏర్పడినట్లు తెలిసే వరకూ బాధితులు ఈ సమస్య గురించి తెలుసుకోలేరు. గ్లకోమా ఉందా ? అనే విషయాన్ని నిర్ధారించుకోవడానికి నేత్ర వైద్యులను సంప్రదించడం అవసరం.

## ప్రమాదకర అంశాలు

ప్రతి ఒక్కరూ గ్లకోమాకు గురయ్యే అవకాశాలు ఉన్నప్పటికీ, కొన్ని అంశాలు ఈ వ్యాధి సోకడానికి హేతువులవుతాయి. వాటిలో ముఖ్యమైనవి 40 సంవత్సరములు వయస్సు దాటిన వారు, కుటుంబ సభ్యులలో ఎవరికైనా గ్లకోమా వ్యాధి ఉన్న వారు. దగ్గరి చూపు కోసం వాడుతున్న కళ్ల అద్దాల నెంబరు తరచూ పెరుగుతూ ఉన్నట్లయితే, తరచుగా తలనొప్పి వస్తుండటం, దీపం చుట్టూ కాంతి వివిధ రంగుల్లో కనిపిస్తుండటం, దృష్టి క్షేత్రంలో లోపాలు ఏర్పడటం, మధుమేహంతో బాధపడేవారు, ధూమపానం చేసేవారు. కంటికి బలమైన గాయం తగలడం, అధిక రక్తపోటు, కార్నియా మధ్య భాగం 0.5 మి.మీ కంటే తక్కువ దళసరి కలిగి ఉండడం. మొదలైన అంశాలు గ్లకోమా సోకడానికి ప్రమాదకర అంశాలుగా పరిణమిస్తాయి. పై లక్షణాలతో ఎవరైనా ఇబ్బందిపడుతుంటే వెంటనే కంటి వైద్యులను సంప్రదించాలి.

## పరీక్షలు

గ్లకోమా అని అనుమానం కలిగినప్పుడు వైద్యులు కొన్ని పరీక్షలు నిర్వహిస్తారు. కంటిలో ఒత్తిడిని నమోదు చేయడం, కంటి నాడి పరీక్ష, దృష్టి క్షేత్ర పరీక్ష, ప్రత్యేకమైన లెన్స్ సహాయంతో గొనియోస్కోపి పరీక్ష

## చికిత్స

- **వైద్యచికిత్స :** కంట్లో చుక్కల మందులు వేయడం (ఈ చుక్కల మందులు జీవితాంతం వాడాలి)
- **లేజర్ చికిత్స :** కొన్ని రకాల గ్లకోమాలకు మాత్రమే ఈ చికిత్స ఉపయోగపడుతుంది.
- **శస్త్రచికిత్స :** పై పద్ధతుల వల్ల కంటిలోని ఒత్తిడి (ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్) నియంత్రణలోకి రాకపోతే శస్త్రచికిత్స అవసరమవుతుంది.



ఈ చికిత్సల ద్వారా కంటిలో ఉండే యాక్వస్ ద్రవం ఒత్తిడిని స్థిరంగా ఉంచడం వల్ల ఇకపై చూపు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. ఒకసారి గ్లకోమా ఉన్నట్లు తెలుసుకున్న తర్వాత ఆ రోగులు జీవితకాలం పాటు క్రమం తప్పకుండా కంటి వైద్య నిపుణుడితో ఫాలోఅప్‌లో ఉండడం, వారు సూచించినట్లు పరీక్షలను క్రమం తప్పకుండా చేయిస్తూ ఉండడం అవసరం. ఆ పరీక్షల్లో వచ్చిన ఫలితాలను బట్టి తీసుకునే చికిత్స క్రమాన్ని డాక్టర్లు నిర్ణయిస్తుంటారు. మందులను మారుస్తుంటారు.

# శ్రద్ధ... అవగాహనలతో.. కిడ్నీ భద్రం

- ప్రతి 10 మందిలో ఒకరు కిడ్నీ వ్యాధిగ్రస్తులు అవుతున్నారు.
- వందకు పైగా కిడ్నీ మార్పిడీలు విజయవంతం.
- చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే కిడ్నీ భద్రం.

– డా॥ కొల్లా ప్రవీణ్ కుమార్,
నారాయణ నెఫ్రాలజి విభాగాధిపతి





ప్రపంచ కిడ్నీ వ్యాధి దినోత్సవం సందర్భంగా నారాయణ హాస్పిటల్ నెఫ్రాలజి విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 10సం॥ల క్రితం కిడ్నీ మార్పిడి చేయించుకున్నవారు, కిడ్నీ దానం చేసిన వారితో కలసి వినూత్న కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు ప్రారంభిస్తూ, సుమారు 12 సం॥ల క్రితం నారాయణ హాస్పిటల్‌లో కిడ్నీ మార్పిడిని ప్రారంభించారని, అప్పటి నుంచి ఇప్పటి వరకూ 100కి పైగా విజయవంతమైన కిడ్నీ మార్పిడిలు నారాయణ నెఫ్రాలజి విభాగాధిపతి డా॥ కె. ప్రవీణ్ కుమార్ గారి నేతృత్వంలో జరిగాయన్నారు.

కిడ్నీ మార్పిడి చేసుకున్న వారికి గానీ, కిడ్నీ దానం ఇచ్చిన వారికి గానీ సరైన అవగాహన, శ్రద్ధవహిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారు అనేందుకు ఇక్కడికి వచ్చిన వారే ఒక చక్కటి ఉదాహరణ అని తెలియజేశారు. ప్రపంచ కిడ్నీ వ్యాధి దినోత్సవం సందర్భంగా నారాయణ హాస్పిటల్ ఒక క్రొత్త కిడ్నీ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సుమారు రూ॥2000/- విలువ చేసే ఈ ప్యాకేజిని కేవలం రూ॥799/- కే నిర్వహించడం జరుగుతుందన్నారు.

అనంతరం నెఫ్రాలజి విభాగాధిపతి డా॥ కె. ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ చిన్నచిన్న జాగ్రత్తలు పాటిస్తే కిడ్నీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని తెలియజేశారు. నియంత్రణ లేని ఆహారం, వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి, ధూమపానం, మద్యపానం, సొంతవైద్యం, కలుషిత నీరు తదితర కారణాల వలన కిడ్నీ జబ్బులు ప్రబలుతున్నాయని, ప్రస్తుతం ప్రతి 10 మందిలో ఒకరు కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. ముందస్తు వైద్య పరీక్షల ద్వారా కిడ్నీ వ్యాధిని అరికట్టే మార్గం ఉందని,

అందుకోసమే మార్చి 10వ తేది నుంచి మార్చి 31వ తేది వరకూ ఈ కిడ్నీ ప్యాకేజిని ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు.

నారాయణ హాస్పిటల్ AGM భాస్కర్‌రెడ్డి గారు మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్ నెఫ్రాలజి విభాగం దక్షిణ భారత దేశంలోనే ఒక ప్రత్యేకమైన గుర్తింపును, విశిష్టతను కలిగివుందన్నారు. కిడ్నీ భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ, అత్యధికులకు డయాలసిస్‌లు చేయడంలోనూ, విజయవంతంగా కిడ్నీ మార్పిడీలను నిర్వహించడంలోనూ నారాయణ నెఫ్రాలజి విభాగం ముందుందన్నారు. ఈ రోజు అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ ప్యాకేజి యొక్క వివరాల కోసం 7331170063 ఫోన్ నంబరును సంప్రదించాలని కోరారు.

అనంతరం కిడ్నీ మార్పిడి చేయించుకున్నవారు, కిడ్నీ దానం చేసిన వారు తమతమ అనుభవాలను పంచుకుంటూ, నారాయణ హాస్పిటల్ సేవలను కొనియాడారు. అనంతరం కిడ్నీ మార్పిడి చేయించుకున్నవారికి ప్రత్యేకమైన మెడికల్ కిట్స్‌ను నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు, నెఫ్రాలజిస్ట్‌లు డా॥ కె. ప్రవీణ్ కుమార్, డా॥ ఎస్. రాఘవేంద్రగార్లు అందజేశారు.

## ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా...

## 'నారాయణ'లో చెవి,ముక్కు, గొంతు వ్యాధుల

# ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం



ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా మార్చి 03వ తేదిన నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం నందు ఉచిత వైద్య శిబిరంను నిర్వహించడం జరిగింది.

ఈ శిబిరంలో చెవిలో వినికిడి సమస్యలు, చీము కారుట మరియు తల తిరుగడం వంటి సమస్యలు ఉన్న సుమారు 100కి పైగా రోగులకు ఉచితంగా వినికిడి పరీక్షలు,



ఆడియోమెట్రి పరీక్షలను చేయడం జరిగింది. వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్సకు అవసరమైన సలహాలు, సూచనలు అందించడం జరిగింది. అలాగే శస్త్రచికిత్స అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు కూడా చేస్తామని తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా।। పి. ప్రతిమ గారు మాట్లాడుతూ చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధులకు సంబంధించిన సమస్యలకు వ్యాధి నిర్ధారణ చేసేందుకు అత్యంత అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నాయని, నిష్ణాతులైన వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, యాజమాన్యం సహకారంతో అతి తక్కువ ఖర్చుతో వైద్య చికిత్సలు అందిస్తున్నామని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


నారాయణ హాస్పిటల్ చెవి ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగాధిపతి డా।। నారా జనార్ధన్ గారు మాట్లాడుతూ శబ్ధ కాలుష్యం, ఇతరత్రా ఇన్ఫెక్షన్‌ల వలన చెవుడు, వినికిడి లోపం బాధితులు పెరుగుతున్నారని, ప్రతి వెయ్యి మంది జనాభాలో ఒకరు నుంచి ముగ్గురు వినికిడి లోపంతో బాధపడుతున్నారని, అలాగే ప్రతి వెయ్యి మందిలో ఒకరిద్దరు బాల్యంలోనే శాశ్వత వినికిడి లోపంతో బాధపడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందని దీని నివారణలో భాగంగానే ఈ రోజు 'ప్రపంచ వినికిడి దినోత్సవం' సందర్భంగా ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రొఫెసర్ డా।। కృష్ణచైతన్య గారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం దేశంలో దాదాపు 6.3 కోట్ల మందికి పైగా వినికిడి లోపంతో బాధపడుతున్నారని, అలాగే నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ వెల్లడించిన ప్రకారం ప్రస్తుతం ప్రతి లక్ష జనాభాలో 291 మందికి తీవ్రమైన వినికిడి లోపం ఉందని, వీరిలో ఎక్కువ శాతం 0-14 ఏళ్ల లోపు వారేనని, దేశంలో ఏటా 27 వేల మంది పిల్లలు చెవిటి వారిగా పుడుతున్నారని, 2050 నాటికి ప్రతి నలుగురిలో ఒకరు వినికిడి సమస్యతో బాధపడుతుంటారని, 50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సున్న డయాబెటిక్ బాధితుల్లో 70 శాతం మందికి గణనీయంగా వినికిడి లోపం ఉందని, కాబట్టి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని సమస్యలకు సరైన చికిత్స తీసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని వైద్యులు డా।। రమేష్ బాబు, డా।। కుసుమాంజలి, డా।। షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన

## హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు



నా పేరు శామ్యూల్(35) వృత్తి రీత్యా నేను అకౌంట్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నాను. నాకు సడన్‌గా గుండెల్లో నొప్పి రావడంతో అది సాధారణమైన నొప్పి గా భావించి, తట్టుకునేందుకు చాలా ప్రయత్నం చేశాను. కానీ ఆ నొప్పిని నేను భరించలేక కుటుంబ సభ్యులకు చెప్పాను వెంటనే వారు నన్ను స్థానికంగా ఉన్న ఓ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు వారు నాకు ఈసీజీ పరీక్ష నిర్వహించి, గుండె సమస్య ఉందని వెంటనే ఏదైనా మంచి హాస్పిటల్‌కు వెళ్లమని సలహా ఇవ్వడంతో మేము నారాయణ హాస్పిటల్‌కు రావడం జరిగింది. ఇక్కడి గుండె వైద్యులు నాకు అవసరమైన పరీక్షలు, యాంజియోగ్రామ్ నిర్వహించి, గుండె రక్తనాళాల్లో పూడికలు ఉన్నాయని వెంటనే బైపాస్ సర్జరీ చేయాలని సూచించారు. అందుకు నేను మా కుటుంబ సభ్యులం అంగీకరించడంతో నారాయణ హాస్పిటల్‌లోని కార్డియోథొరాసిక్ సర్జన్ డా।। అశోక్ నంజప్ప గారు నాకు గుండె బైపాస్ సర్జరీని విజయవంతంగా నిర్వహించి, నన్ను, నా కుటుంబాన్ని కాపాడారు. ఈ సందర్భంగా ఆధునిక పద్ధతిలో బైపాస్ సర్జరీ నిర్వహించి, విజయవంతం చేసిన డా।। అశోక్ నంజప్ప గారికి మరియు వారి బృందానికి, అలాగే డా।। వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఇటువంటి ఆధునిక శస్త్రచికిత్సలను అందుబాటులో ఉంచిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**– శామ్యూల్, సెల్ : 7286866096**



డా।। అశోక్ నంజప్ప
కార్డియోథొరాసిక్ సర్జన్
గుండెవ్యాధుల శస్త్ర చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

## టోటల్ ఆర్టీరియల్ గ్రాఫ్టింగ్ - బైపాస్ సర్జరీ

సాధారణంగా గుండె రక్తం సరఫరా చేసేటటువంటి రక్తనాళంలో పూడిక ఏర్పడితే మనకు గుండెనొప్పి రావడం జరుగుతుంది. దానినే మనం "హార్ట్ ఎటాక్" అంటాము. ఈ వ్యాధికి వివిధ రకాలైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. (కరొనరీ స్టంటింగ్, బైపాస్ సర్జరీ) రక్తనాళాల్లో మల్టిపుల్ అంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ పూడికలు ఉన్నపుడు బైపాస్ సర్జరీ అవసరం ఉంటుంది.

ఈ బైపాస్ సర్జరీ చేసినపుడు సాధారణంగా రోగి యొక్క కాలు నుంచి రక్తనాళం (సిరలు) తీసి గుండెకు బైపాస్ సర్జరీలో వినియోగిస్తారు. ఇవి సాధారణంగా 5 నుంచి 7 సంవత్సరాలపాటు పనిచేస్తాయి. కొన్ని సంవత్సరాల పరిశోధనలు మనకు ఏం చెబుతున్నాయంటే ఈ బైపాస్ సర్జరీలో కాలు నుంచి తీసే రక్తనాళం కాకుండా చేతి నుంచి తీసిన ధమనులు (రేడియల్ ఆర్టరి) వాడినట్లయితే అవి దీర్ఘకాలం పని చేస్తాయని (10 నుంచి 15 సంవత్సరాలపాటు) పరిశోధనల్లో తేలింది.

**అయితే ఈ విధానాన్ని అనుసరించాలంటే ఎంతో నైపుణ్యం అవసరం. నారాయణ హాస్పిటల్‌లోని కార్డియోథొరాసిక్ సర్జన్ డా।। అశోక్ నంజప్ప గారు ఈ విధానంలో శిక్షణపొంది, ఎంతో నైపుణ్యం సాధించి, విజయవంతంగా చేస్తున్నారు.**

స్పందన

## నారాయణ డాక్టర్లు చూపిన కృషే మా బిడ్డ మెరుగైన జీవనానికి పెన్నిధి

నా పేరు డి. వాసు మాది నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్ల గ్రామం. నా కుమార్తె డి. వసుంధర(20) కు నెల రోజుల క్రితం తీవ్రమైన జ్వరం,రావడంతో నెల్లూరు నగరంలోని ఓ హాస్పిటల్ నందు చూపించాము తర్వాత జ్వరం తగ్గింది, తిరిగి రెండు రోజులకే విపరీతమైన వాంతులు, విరోచనాలు, జ్వరంగా ఉండడంతో హాస్పిటల్ నందు సంప్రదించాము. వారు ఊపిరితిత్తులు సమస్య ఉన్నదని, వేరొక హాస్పిటల్‌కు పంపినారు అక్కడి వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేసి, ఊపిరితిత్తుల సమస్య తీవ్రంగా ఉన్నదని, వెంటనే చెన్నై వెళ్లమని సలహా ఇచ్చారు. వెంటనే మేము చెన్నై నగరంలోని ఓ ప్రముఖ హాస్పిటల్ ను సంప్రదించాము అక్కడి వైద్యులు కూడా పరీక్షలు చేసి ఊపిరితిత్తులు బాగా పాడయిపోయాయని, పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని, చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుందని, అయినా బ్రతికేందుకు అవకాశాలు చాలాచాలా తక్కువగా ఉన్నాయని, మీరు నెల్లూరుకే వెళ్లమని సలహా ఇవ్వడంతో మాకు ఏమీ అర్థం కాలేదు, నా కుమార్తె వసుంధరకు చిన్న పాప కూడా ఉంది, మా కుటుంబ సభ్యులం అంతా తీవ్ర వేదనతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో నెల్లూరు కు బయలుదేరావు. మార్గమధ్యంలో మాకు పరిచయం ఉన్న డా।। రాఘవేంద్ర గారికి ఫోన్ చేసి విషయం చెప్పగా ఆయన వెంటనే నారాయణ హాస్పిటల్‌కు వెళ్లమని సలహా ఇవ్వడంతో నారాయణ హాస్పిటల్‌కు చేరుకుని, శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగంలోని డా।। కళ్యాణి గారిని సంప్రదించాము.



డా।। కె. కళ్యాణి
పల్మనాలజిస్ట్
శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్



పేషెంట్‌తో తల్లిదండ్రులు

డాక్టరు కళ్యాణి గారు పేషంట్ పరిస్థితిని చూసి, రిపోర్టులను పరిశీలించి, ఊపిరితిత్తులు 80% వరకూ దెబ్బతిన్నాయని, దాని ప్రభావం వలన గుండె రక్తనాళం కూడా దెబ్బతిన్నదని, లివర్ కూడా ఇన్‌ఫెక్షన్ అయ్యిందని, కోలుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని, అయినా ప్రయత్నిస్తాను మీరు అధైర్యపడకండి అని మాకు ధైర్యం చెప్పి, అడ్మిట్ చేసుకుని చికిత్సను ప్రారంభించారు. ఊపిరితిత్తులలోని బయటి పొరలలో రెండువవైపులా గాలి, నీరు చేరడం అలాగే న్యుమోనియా తీవ్రత అధికంగా ఉండడంతో.. జాగ్రత్తలు పాటిస్తూ ఒక ప్రత్యేక విధానం ద్వారా (Pigtail) ఊపిరి తిత్తులలోని గాలి, నీరును క్రమేపీ తగ్గించుకుంటూ వచ్చారు. ఇందుకు సుమారు నెలరోజులు ట్రీట్‌మెంట్ అవసరం అయినది. అలాగే మరల ఇన్ఫెక్షన్ కలగకుండా తగిన మందులు వాడుతూ... పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ... నా బిడ్డ వెంటనే కోలుకునేలా, తిరిగి సాధారణ స్థితికి వచ్చేలా కంటికి రెప్పలా కాపాడి, నా బిడ్డ ప్రాణాలు నిలబెట్టారు. ఇంత కంటే ఆనందం ఇంకేముంటుంది. ఇప్పుడు నా బిడ్డ పూర్తిగా కోలుకుంది, మహా నగరంలో కాదు....... మన నగరంలో ....మన నారాయణలో.

ఈ నెల రోజుల పాటు నేను ఇక్కడ అనేక విషయాలు గమనించాను, ఇక్కడి సదుపాయాలు, డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయి. ఇంత గొప్ప హాస్పిటల్ మన నెల్లూరు నగరంలో ఉండడం మన అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి, డా।। కళ్యాణి గారికి మరియు వారి బృందానికి, నర్సులకు, ఇతర సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.


### నా స్వానుభవం - ఇదే కనువిప్పు కూడా...

ఆరోగ్యసమస్య ఎప్పుడూ చెప్పిరాదు. అలా అని తాత్సారం చేసేందుకు వీలులేదు. హాస్పిటల్‌కు వెళ్ళాల్సిందే... వైద్యనిపుణుని సూచనలు పాటించాల్సిందే... ఆరోగ్యం కాపాడుకోవాల్సిందే. ఇందులో ఎటువంటి మినహాయింపులుండవు. అయితే!.. ఆలోచించాల్సిందంతా సరైన హాస్పిటల్ అందులో అందించే వైద్యసదుపాయలు గురించి మాత్రమే కానీ... మహా నగరాల్లోన్ని హాస్పిటల్స్ అయితే మన ఆరోగ్యానికి భరోసా అనే దూరాలోచన నుండి మనం బయటపడాలి. "దూరపు కొండలు నునుపు" గానే ఉంటాయి. దగ్గరకు వెళితే తెలుస్తుంది విషయం ఏపాటిదో... అనుభవించాకాబట్టి చెబుతున్నా. ఆందోళన నుండి బయటపడి ఆలోచించి నిర్ణయం తీసుకోండి మన నగరంలోనే గొప్ప హాస్పిటల్‌గా బాసిల్లుతున్న నారాయణ హాస్పిటల్లోనే చికిత్సలందుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, ఆర్థిక భారాన్ని నియంత్రిద్దాం.

**– డి.వాసు, సెల్ : 9346504188**

## పరిపక్వత తక్కువ


**ప్ర : డౌన్ సిండ్రోమ్ అంటే ఏమిటి ?**



జ : డౌన్ సిండ్రోమ్ అనేది ఒక వ్యక్తికి అదనపు క్రోమోజోమ్ ఉన్న పరిస్థితి. క్రోమోజోములు శరీరంలోని జన్యువుల చిన్న 'ప్యాకేజీలు'. గర్భధారణ సమయంలో మరియు పుట్టిన తరువాత శిశువు యొక్క శరీరం ఎలా ఏర్పడుతుంది మరియు ఎలా పనిచేస్తుందో ఇది నిర్ణయిస్తుంది. సాధారణంగా ఒక శిశువు 46 క్రోమోజోములతో పుడుతుంది. డౌన్ సిండ్రోమ్ ఉన్న పిల్లలు ఈ క్రోమోజోములలో ఒకటైన క్రోమోజోమ్ 21 యొక్క అదనపు కాపీని కలిగి ఉంటారు. క్రోమోజోమ్ యొక్క అదనపు కాపీని కలిగి ఉండటాన్ని వైద్య పరిభాషలో 'ట్రిసోమీ' అంటారు. డౌన్ సిండ్రోమ్‌ను ట్రిసోమీ21 అని కూడా సూచిస్తారు. ఈ అదనపు కాపీ శిశువు యొక్క విధానాన్ని మారుస్తుంది. శరీరం మరియు మెదడు అభివృద్ధి చెందుతాయి. ఇది శిశువుకు మానసిక మరియు శారీరక సవాళ్లను కలిగిస్తుంది. డౌన్ సిండ్రోమ్ ఉన్న వ్యక్తులు ఒకేలా కనిపించినప్పటికీ ప్రతి వ్యక్తికీ వేర్వేరు సామర్థ్యాలు ఉంటాయి. డౌన్ సిండ్రోమ్ ఉన్న వ్యక్తుల 'ఐక్యు' (మేధస్సు యొక్క కొలమానం) స్వల్పం నుంచి మధ్యస్థంగా, తక్కువగా కలిగి ఉంటారు. మరియు ఇతర పిల్లలకంటే మాట్లాడటంలో నెమ్మదిగా ఉంటారు.

## ఆ పరీక్షే కొలమానం కాదు

**ప్ర : వి.డి.ఆర్.ఎల్ పరీక్ష అంటే ఏమిటి ?**





జ : సిఫిలిస్ వ్యాధి నిర్ధారణ కోసం విడీఆర్ఎల్ పరీక్ష చేస్తుంటారు. ఈ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఖచ్చితమైన ఫలితాలు వస్తాయని మాత్రం చెప్పడం కష్టమే. సిఫిలిస్ వ్యాధి లేకపోయినా కొన్ని సందర్భాలలో వ్యాధి ఉన్నట్లు విడీఆర్ఎల్ పరీక్షల్లో తేలుతుంటుంది. న్యుమోనియా, మలేరియా వంటి వ్యాధులు వచ్చినపుడు, కొన్ని రకాల టీకాలు వేయించుకున్నపుడు ఇలాంటి పరిస్థితి ఏర్పడవచ్చు. నిద్ర మాత్రలు వాడేవారిలో లెప్రసీ ఉన్నప్పుడు కూడా ఇదే రకమైన ఫలితం రావడానికి అవకాశం ఉంది. కాబట్టి పూర్తిగా విడీఆర్ఎల్ పరీక్ష మీద ఆధారపడడం తగదు. అయితే సిఫిలిస్‌తో బాధపడుతున్న తల్లి నుంచి గర్భస్థ శిశువుకు సోకడానికి అవకాశముంది. అందుకని అనుమానం ఉంటే విడీఆర్ఎల్ పరీక్ష చేయించుకోవడం ఉత్తమం. ఎందుకంటే శిశువుకు సిఫిలిస్ సోకితే అనేక అనారోగ్య లక్షణాలతో బాధపడుతుంటుంది. గర్భస్థ శిశువుకు వ్యాధి సోకితే గర్భస్రావం జరిగే అవకాశం ఉంది. బిడ్డ జన్మించిన కొద్ది కాలానికే చనిపోవచ్చు. శిశువు సిఫిలిస్ తో బాధపడుతున్నప్పటికీ ఆ లక్షణాలు పుట్టిన వెంటనే కొందరిలో కనబడవు. క్రమంగా కొద్ది కాలానికి సిఫిలిస్ లక్షణాలు బయటపడతాయి. లింఫ్ గ్రంధులు వాయడం, పాలు త్రాగకపోవడం, నీరసంగా ఉండడం, ఎర్రటి దద్దుర్లు కనబడటం, జననేంద్రియాల వద్ద పుండ్లు రావడం వంటివి జరగవచ్చు. ఇంకా అనేక లక్షణాలు కనబడతాయి. ఇటువంటప్పుడు వైద్యులను సంప్రదించి, ఆ లక్షణాలు ఉంటే చెప్పడం మంచిది. కొంత మందికి మొదటిసారి ఎటువంటి మందులు వాడకపోయినా తగ్గిపోతుంది. అది పూర్తిగా తగ్గిపోవడం మాత్రం కాదు. కొద్ది కాలానికి వ్యాధి రెండవ దశకు అడుగుపెట్టి మరలా వ్యాధి లక్షణాలు కనబడతాయి.

## ప్రశ్న - సమాధానం

## చెడు రక్తం పేరుకుపోతే

**ప్ర : డి.వి.టి అంటే ఏమిటి ?**




జ : మన శరీరంలో తల నుంచి కాళ్ల వరకూ... ప్రతి అవయవానికీ.. ప్రతి కణానికీ రక్త సరఫరా అవసరం. అందుకే మన ఒళ్లంతా రక్తనాళాలు ఉన్నాయి. వీటిలో ఆక్సిజన్ ఉన్న మంచి రక్తాన్ని గుండె నుంచి శరీరమంతా సంఫరా చేసే ధమనులుంటాయి, ఆ పక్కనే మన శరీరం ఆక్సిజన్‌ను వినియోగించేసుకున్న తర్వాత తిరిగి ఆ రక్తాన్ని శుద్ధి చేయటానికి గుండెకు తీసుకెళ్లే సిరలుంటాయి. గుండె చేరిన ఆ రక్తం అక్కడి నుంచి ఊపిరితిత్తుల్లోకి వెళ్లి, అక్కడ శుద్ధి అయ్యి... తిరిగి గుండెలోకి వచ్చి ధమనుల ద్వారా శరీరమంతా ప్రవహిస్తుంది. ఇలా కాళ్ల నుంచి రక్తాన్ని శుద్ధి కోసం వెనక్కి (అంటే పైకి) తీసుకెళ్లే సిరల్లో రక్తం ఎక్కడన్నా గడ్డ కట్టే అవకాశం ఉంటుంది. ఇలా రక్తం గడ్డ కట్టి, ప్రవాహానికి అవరోధంగా తయారైనప్పుడు... ఇక ఆ రక్తనాళంలో రక్తప్రవాహం నిలిచిపోతుంది. కింది నుంచి ఇక రక్తం పైకి వెళ్లే పరిస్థితి ఉండదు. ఫలితంగా ఆ కింది భాగంలో చెడు రక్తం నిలిచిపోయి ... కాలు లేదా చేయి వాచిపోతుంది. ఇదే 'డీప్ వెయిన్ థ్రాంబోసిస్' (డి.వి.టి) సమస్యకు ఆరంభం ! దీన్ని ఈ దశలోనే గుర్తించి సరైన చికిత్స ఆరంభించకపోతే ఆ కాలిని లేదా చేయిని కోల్పోవాల్సిన పరిస్థితి తలెత్తవచ్చు.. కొన్నిసార్లు ప్రాణాల మీదకి రావచ్చు. అందుకే ఒక కాలు ఎర్రబడి, వాచిపోయి, జ్వరం కూడా తోడై, నడక బాధాకరంగా తయారైనపుడు దాన్ని ఎట్టి పరిస్థితుల్లో విస్మరించకూడదు. వెంటనే 'డి.వి.టి'గా అనుమానించడం అన్ని విధాల శ్రేయస్కరం.


# తల దించికాదు సమాంతరంగా ఉంచండి



డా॥ విద్యాసాగర్
ఎండోస్కోపిక్ న్యూరోసర్జన్
న్యూరో సర్జరీ విభాగం
నారాయణ హాస్పిటల్

ముఖాన్ని నిటారుగా నిలబెట్టేది మెడ. మహిళల్లో ఎక్కువగా కనిపించే ఆరోగ్య సమస్యల్లో మెడనొప్పి కూడా ఒకటి. నిరంతరం చేసే పనులు, కొన్ని సాంప్రదాయ పద్ధతులు ఇందుకు ఎక్కువగా కారణం అవుతున్నాయి. అవేంటో తెలుసుకోండి.....

తలెగరేస్తూ అలా నడవకు పొగరనుకుంటారు. తల వంచుకుని కూర్చోవాలి తెలిసిందా.. ఆడపిల్లలకు తమ జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఎదురయ్యే మాటలే ఇవి. కానీ ఇవి ఆరోగ్యకరమైన అలవాట్లు కావని చెప్తోంది ఆధునిక వైద్య శాస్త్రం. ఎందుకంటే తల వంచుకు కూర్చోవడం, నడవడం, పెద్దమనిషి తరహా అనుకుంటారు కొందరు. అణకువగా ఉన్నట్లు భావిస్తారు. నిరంతరం ఇదే ప్రక్రియ కొనసాగిస్తే మెడలోని వెన్నుపూసలు, వెన్నుపాము, నరాలపై ఒత్తిడి ఎక్కువ అవుతుంది. అందువల్ల అనేక ఆరోగ్య సమస్యలు తెలెత్తుతాయి. తల భారాన్ని మోసేది మన మెడ. అంతేకాక మన శరీరంలోని రెండు ముఖ్య భాగాలైన మొండెం, తలను కలుపుతోంది. మెదడు ఇంకా ఇతర అవయవాల మధ్య సమాచార మార్పిడి చేసే నరాలు మెడ ద్వారా వెళతాయి. అందువల్ల మెడ కూడా శరీరంలోని ఒక ముఖ్య భాగమే. సాధారణంగా మెడ పరిశుభ్రత, ఆరోగ్యం గురించి అంతగా పట్టించుకోరు. తల బరువును మోసే మెడను శుభ్రంగా ఉంచుకోవాలి. మరీ కష్టపెట్టకూడదు. అప్పుడే మెడ ఆరోగ్యంగా ఉంటుంది.



**మెడ గూర్చి కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు:** కింద కూర్చున్నా, నడుస్తున్నా లేక ఏ స్థితిలో ఉన్నా మెడను నిటారుగా ఉంచాలి. టీవి, సినిమా చూసేటప్పుడు ముందుకు వంగవద్దు. కొందరికి విపరీతమైన మెడ నొప్పి ఉంటుంది. అది భుజంలోకి, చేతులలోకి కూడా వ్యాపిస్తుంది. దీనినే సర్వికల్ స్పాండిలైటిస్ అంటారు. ఫిజియోథెరపీ, కాలర్లను ఉపయోగించడంతోపాటు పూర్తి బెడ్ రెస్ట్ కూడా ఈ నొప్పి తగ్గడానికి అవసరం. అంతేకాని, ఇరుకు మంత్రం, బెణుకు మంత్రం, మెడ విరుచుకోవడం వంటి వాటివల్ల నొప్పి పెరిగి, పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది.

మెడ దగ్గర చాలా ఎక్కువగా ఉండే లింఫ్‌గ్లాండ్స్ వాస్తే కూడా మెడనొప్పి వస్తుంది. మెడ నరాలపై ఒత్తిడి ఎక్కువైనప్పుడు నొప్పి చేతులు, భుజాలలోకి వ్యాపించడం, జివ్వుమని లాగడం ఉంటుంది. ఛాతిలో ముందు వెనకలకు కూడా వ్యాపించవచ్చు. కంటి దోషాల వల్ల కూడా మెడనొప్పి వచ్చే అవకాశం ఉంది. కంటికి తగిన వైద్యం చేయిస్తే మెడనొప్పి కూడా తగ్గిపోతుంది. ఎండ, వేడి, చలి వీటికి మెడ ఎక్స్‌పోజ్ చేయకూడదు. అలాచేస్తే మెడ కమిలి పోతుంది, నల్లబడుతుంది. మరీ ఎక్కువ ఆభరణాలతో మెడను ఇబ్బంది పెడితే చర్మం ఒరుసుకుపోతుంది. బిరుసుగా అవుతుంది. ఇంట్లో ఉన్నప్పుడు సింపుల్‌గా ఉండే నగలు ధరించడం మంచిది. ముఖంతోపాటు మెడను కూడా సబ్బుతో శుభ్రపరుస్తూ ఉండాలి. మెడకు కూడా వ్యాయామం అవసరం. అన్ని వైపులకు మెడను తిప్పాలి. అందువల్ల మెడకు సరిగా రక్తప్రసరణ జరుగుతుంది. అంతేగాక మెడ కొవ్వు కరిగి చర్మం పలచబడుతుంది. ఎక్కువ బరువులు మోయడం, ఎక్కువసేపు వాహనాలు నడపడం, ఎక్కువసేపు నిలబడడం మానాలి. వృత్తిరీత్యా ఎక్కువ సమయం కంప్యూటర్ స్క్రీన్స్ ముందు కూర్చుని పనిచేసే వారు గంటకు ఒకసారి 5 లేదా 10 ని॥లు విశ్రాంతి తీసుకోవాలి. మెడనొప్పితో బాధపడేవారు క్రమం తప్పక నెక్ ఫిజియోథెరపి చేయించుకోవాలి. తదేకంగా సెల్‌ఫోన్ స్క్రీన్ చూడడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన కూడా సమస్య రావచ్చు. సమస్య తీవ్రత మరీ ఎక్కువగా ఉంటే వైద్యుని సంప్రదించాలి.

## ప్రపంచ నీటికాసుల (గ్లకోమా) దినోత్సవం

# అవగాహనతో గ్లకోమాను జయించవచ్చు

– డా॥ జి. ఉదయ్ కుమార్, నారాయణ హాస్పిటల్

నీటికాసుల (గ్లకోమా) వ్యాధి వలన ప్రతి ఏడాది సుమారుగా 10 లక్షల మంది శాశ్వతంగా చూపుకోల్పోతున్నారు. ప్రపంచ గ్లకోమా వ్యాధి అవగాహన వారోత్సవాలలో భాగంగా నారాయణ మెడికల్ కళాశాల హాస్పిటల్ కంటి వైద్య విభాగం ఆధ్వర్యంలో గ్లకోమా అవగాహన కార్యక్రమం జరిగింది.



ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ కంటి వ్యాధుల చికిత్సా విభాగాధిపతి డా॥ జి. ఉదయ్ కుమార్ గారు మాట్లాడుతూ గ్లకోమా ఎందుకు వస్తుంది, ఎలా వస్తుంది, ఎలా నివారించవచ్చు మరియు చికిత్సా విధానాలు ఎలా ఉన్నాయి అనే అంశాలను వివరించారు. కేవలం అవగాహనతోనే ఈ వ్యాధిని నయం చేసుకోవచ్చని, ముఖ్యంగా 40 సంవత్సరములు వయస్సు దాటిన వారు, షుగర్ వ్యాధి, రక్తపోటు గల వారు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం గ్లకోమా వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ సి.హెచ్ కుమార్ అమృత్ గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఈ వ్యాధి పట్ల సరైన అవగాహన లేదని, ఎక్కువ కాలం స్టిరాయిడ్ మందులు వాడే వారికి అలాగే కుటుంబ పెద్దలు ఈ వ్యాధి భారిన పడిఉంటే వారి పిల్లలకు ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కంటి వ్యాధుల విభాగంలోని. డా॥ కె. రమ్య, డా॥ ఆశ్రిత, డా॥ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు అలాగే వైద్య విద్యార్థులు, రోగులు సుమారు 100 మందికి పైగా హాజరయ్యారు.

# నారాయణ స్పెషాలిటి హాస్పిటల్

ప్రపంచ కిడ్నీవ్యాధుల దినోత్సవం సందర్భంగా...

కిడ్నీవైద్యంలో ఎన్నో మైలురాళ్ళు దాటిన

**నారాయణ హాస్పిటల్ "నెఫ్రాలజి విభాగం"**

**కిడ్నీ వ్యాధుల నిర్ధారణ చెకప్ ప్యాకేజ్‌ను**

**10-03-2022 నుండి 31-03-2022 వరకు అందుబాటులోనికి తెచ్చింది.**

**కిడ్నీ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు**

- Nephrology Consultation
- Random Blood Sugar (RBS)
- Sr. Creatinine
- Ultrasound Abdomen
- Complete Urine Examination (CUE)
- Sr. Electrolytes
- Urine Micro Albumin

రూ. ~~2000/-~~ విలువగల పరీక్షలు కేవలం రూ. **799/-** మాత్రమే

ఈ ప్యాకేజ్ కొరకు నారాయణ సూపర్ స్పెషాలిటి బిల్డింగ్ నెఫ్రాలజి విభాగము నందు ఉదయం గం॥ 8-00 నుండి సాయంత్రం గం॥ 4-00ల వరకు సంప్రదించవచ్చు

వివరములకు మరియు అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించగలరు.

ఫోన్ : 7331170063

గమనిక : ఒక వారంపాటు కిడ్నీ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంచినందులకు ప్రజలనుండి వస్తున్న భారీ స్పందన మరియు వారి కోరికమేరకు... ప్రత్యేక ప్యాకేజ్ గడువు ఈనెల 31 వరకు పొడిగించడమైనది.

- మెడికల్ సూపరింటెండెంట్

# NARAYANA
SPECIALITY HOSPITAL
CHINTHAREDDYPALEM, NELLORE

## క్రిటికల్ కేర్ ఫిజిషియన్

**డా॥ చైతన్య జక్కం గారికి స్వాగతం**



**డా॥ చైతన్య జక్కం**
M.B.B.S. (OSM), M.D. (ANAES) (SVIMS)
FNB, PDCC (Critical Care)
క్రిటికల్ కేర్ ఫిజిషియన్

వీరి సేవలు ఎమర్జెన్సీ విభాగంలో అందుబాటులో ఉంటాయి

**NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్**



ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

# నారాయణ స్పెషాలిటి హాస్పిటల్

చింతారెడ్డిపాళెం, నెల్లూరు.

Ph : 0861- 2317963, 64, 2324111

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

## హాస్పిటల్‌లోని విభాగాలు

### సూపర్ స్పెషాలిటీలు

- గుండె సంబంధిత వ్యాధుల విభాగం
- గుండె శస్త్రచికిత్సల విభాగం
- మెదడు నరాల చికిత్సల విభాగం
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
- కిడ్నీ వ్యాధుల విభాగం
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
- ఎండో క్రైనాలజి విభాగం
- ఉదరకోశ వ్యాధుల విభాగం
- ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
- ప్లాస్టిక్ సర్జరి విభాగం
- నియోనెటాలజి విభాగం

### స్పెషాలిటీలు

- జనరల్ మెడిసిన్ విభాగం
- జనరల్ సర్జరీ విభాగం
- కీళ్ళు, ఎముకల విభాగం
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
- చిన్నపిల్లల వ్యాధుల విభాగం
- కంటి వ్యాధుల విభాగం
- శ్వాసకోశవ్యాధుల విభాగం
- చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
- చర్మవ్యాధుల విభాగం
- మానసిక వ్యాధుల విభాగం
- దంత వ్యాధుల విభాగం
- రేడియాలజి విభాగం
- అనస్థీషియా విభాగం



పడకలు : 1,668 ప్రత్యేక విభాగాలు : 25

ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 25

బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు